₹30

మే - 2021

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD

105



- తెలంగాణ గ్రామాలలో పునరుజ్జీవనం
- కోర్టు తీర్పుల్లో నవలలోని అంశాలు
- సామ్యవాద శాస్త్రవేత్త జేబీఎస్ హాల్డేన్
- హైదరాబాదు ప్రాకృత బౌద్ధశాసనం

# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 9 సంచిక: 9 పేజీలు: 60

మే - 2021

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**
**జగాష్ బిబి**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవరేజి
**దప్పు**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
అజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు
సలహాలు, సూచనలు అందించిన
వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.


# లోపలి పేజీల్లో...





గులాం అహ్మద్ ........ భాను శ్రీదేవి ........ 6
సమిష్టి కృషే మానవాళి మనుగడకి రక్షణ.... (ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........ 7
పక్కా హైదరాబాదీ వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ ........ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 9
చారిత్రక వీధి 'రెసిడెన్సీ బజార్' ........ పరవస్తు లోకేశ్వర్ ........ 11
విష్ణుకుండిన గోవిందవర్మ ........ ఈమని శివనాగిరెడ్డి ........ 13
సామ్యవాద శాస్త్రవేత్త - సైన్స్ రచయిత ........ డా. ఆర్. సీతారామారావు ........ 17
అంగారకుడిపై తిరగని మానవుని మమకారం!! ........ పుట్టా పెద్ద ఓబులేసు ........ 19
పదా-శివపేట నగర నిర్మాణ నమూనా ........ కె. క్రిష్ణప్రియ ........ 24
గ్రామాలలో పునరుజ్జీవనం ........ కట్టా ప్రభాకర్ ........ 27
దళితుల జీవన లయ 'దప్పు' ........ డెస్క్ ........ 39
పక్షులకు ముప్పుగా పారిశ్రామిక వ్యర్థాలు ........ ఎసికె. శ్రీహరి ........ 42
అమ్మర్తి -అగ్గలయ్య ........ శ్రీరామోజు హరగోపాల్ ........ 44
తీర్పుల్లో నవలలోని అంశాలు ........ మంగారి రాజేందర్ (జింబో) ........ 47
పుడమితల్లికి నిరంతర పురిటి నొప్పులు! - 9 ........ డా. లచ్చయ్య గాండ్ల ........ 49
వారసత్వ సంపద ........ సుహేనా ........ 53
లాభసాటి పాడి పరిశ్రమ నిర్వహణ ........ అవటోయిన స్వామి ........ 55
మంచిపని ........ బాలచెలిమి ........ 57


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# సామ్యవాద శాస్త్రవేత్త - సైన్స్ రచయిత

జీవితంలో పొందలేకపోయిన వాటి గురించి చాలామంది విచారిస్తూ ఉంటారు. సాధించలేకపోయిన వాటిని పదే పదే తలచుకుని దిగులు చెందుతూ ఉంటారు. గతం గుర్తుచేసుకుని, బాధను దిగమింగుకుంటూ కూడా కొందరు ఉంటారు. అట్లాంటివారు ఎప్పుడైనా శాస్త్రవేత్తల గురించి, సైన్సు రచనలు చేసే వారి గురించి కొద్దిగా చదివితే ఊరట పొందవచ్చుననిపిస్తుంది. పాపులర్ సైన్సు రచనలో ఎంతో పేరు ప్రఖ్యాతి పొందిన, స్వయంగా పలు శాస్త్ర సంబంధిత అంశాల గురించి శోధించి చెప్పిన జేబీఎస్ హాల్డేన్‌ను చదివినప్పుడు చాలా విషయాలు గురించి బెంగ తొలగిపోయింది నాకు. జీవితపు ఏ మూలనో ఏర్పడ్డ వెలితి, అసంతృప్తి మటుమాయమై పోయింది.



నాకు నేను జీవితం గురించి ఏమి ఆలోచిస్తాను? ఏమి ఆశిస్తున్నాను అనే ప్రశ్నవేసుకుని ఆయన ఎంతో సరళమైన సమాధానం చెప్పు కున్నాడు. జీవితానికి కావలసింది తిండి, నీరు, బట్టలు, ఆవాసం అని తేల్చి చెప్పాడాయన. ఇందుకోసం ఆయన మొట్ట మొదట పని కావాలంటాడు. అలాగే పనికి గౌరవప్రదమైన వేతనం కూడా అవసరమంటాడు. ఆనందమంటే మరి ఏమిటో అనుకునేరు – అది చిన్న చిన్న సంతోషాల మొత్తం కాదు. అసలు ఆనందమంటే ఆటంకం, అవరోధం లేకుండా సాగాల్సిన పని లేదా కార్యక్రమం అన్నాడు. ఆ విధంగా పనిని తొలి ప్రాధాన్యంగా గుర్తించాడు. పని చేయటం ద్వారా ఆనందం, సౌఖ్యాలు రెండూ దొరుకుతాయని కూడా భావించాడు హాల్డేన్ మహనీయుడు. కఠినమైనదే అయినా పని, శ్రమ ఆసక్తికరంగా ఉంటుందంటాడు. పని ఎప్పుడూ ఫలాలను అందజేస్తుందని ఆయన అభిమతం. తాను అనుకున్న పనిని ఎంచుకుని చేసుకోగలిగిన వెసులుబాటు, అదృష్టం తనకు దక్కిందని చెపుతూ సైన్సు రచయితల నుంచి వైదొలగదలిస్తే, యుద్ధ వార్తలను అందించే పాత్రికేయుడిగా అది కాదనుకుంటే పిల్లలు కథలు రాసే బాల సాహితీవేత్తగా అది కూడా వద్దనుకుంటే రాజకీయ ఉపన్యాసకుడిగా పనిచేయగల వెసులు బాటు తనకుందని సంతోషిస్తాడు.

జీవితంలో పని తరువాత ఆయన కోరుకున్నది స్వేచ్ఛ. ఎక్కువ మంది కంటే మరింత అధిక స్వేచ్ఛను ఆశించాడు. ముఖ్యంగా భావప్రకటనా స్వేచ్ఛను కోరుకున్నాడు. తాను ఏమనుకుంటున్నది ఏమి ఆలోచిస్తున్నది రాసే, మాట్లాడే స్వేచ్ఛను హాల్డేన్ అభిలషించాడు.

స్వేచ్ఛ తరువాత హాల్డేన్ ఆరోగ్యం కావాలంటాడు. అడపా దడపా వచ్చే తలనొప్పి, పంటినొప్పులతో ఇబ్బంది ఏమీ లేదంటాడు. ఆ మాటకొస్తే ప్రతి ఏడేళ్లకు ఏదైనా తీవ్ర అనారోగ్యం కలిగినా ఫరవాలేదంటాడు. ఏ అనారోగ్యం ఎట్లా కలిగినా పని చేసే శక్తి సామర్థ్యాలతో ఉండాలంటాడు. పని నుంచి కొంత సేదదీరే స్వల్ప ఆనంద సంతోషాలుండాలి. నేను పనిచేసే స్థితిలో లేనప్పుడు మరణించటం పెద్ద విషయమేమీ కాదంటాడు. పని పట్ల ఆ శాస్త్రవేత్తకున్న నిబద్ధత అటువంటిది.

స్వేచ్ఛ ఆరోగ్య విషయాల తరువాత హాల్డేన్ పండితుడు స్నేహాన్ని అధికంగా కోరుకున్నాడు. స్నేహితులు కూడా తాను కలిసిపనిచేసే రంగాలయిన శాస్త్ర, రాజకీయ రంగాలతో సన్నిహితులు. కామ్రేడ్లు వీరి స్నేహం ఆశించాడు. అంతా సమ న్యందులుగా ఉంటే సమాజాన్ని కోరుకున్న హాల్డేన్ తాను ఇతరులను విమర్శించే, ఇతరులు తనను విమర్శ చేయగల సమానత్వం ఉండాలంటాడు అందరి మధ్య. ముందుగానీ, తరువాత గానీ ఎటువంటి విమర్శ, చర్చ లేకుండా ఎవరో ఒకరు ఆదేశిస్తే విధేయంగా అంగీకరించాలనుకునే వారితో నాకు స్నేహం పొసగదు. అలాగే వా ఆదేశాలను విమర్శకు పెట్టకుండా అంగీకరించే వారితో కూడా నాకు స్నేహం కుదరదు అని నిక్కచ్చిగా చెపుతాడు. తనకంటే అతి పేదలతో లేదా ధనికులతో స్నేహం చేయడం చాలా కష్టంగా ఉంటుందంటాడు. ఈ నాలుగంశాలు సాధారణ మానవ అవసరాలు అనే అవగాహన హాల్డేన్ కలిగి ఉన్నాడు.

వీటితోపాటు సాహసం కూడా ఉండాలంటాడు. ప్రమాదం సాహసవంతం కాని ఈ జీవితం తాలింపు లేని కూరలాంటిదని భావిస్తాడు. అయితే ఎవరైనా తమ జీవితం ఉపయోగకరం, ఫలప్రదం అని భావించినప్పుడు రిస్క్‌కోసం రిస్క్ చేయటం తగదనే హెచ్చ కూడా చెపుతాడు.

తాను డిమాండ్ చేయకుండా అభిలషించే అంశాలు కూడా కొన్ని ఉన్నాయి. కొన్ని పుస్తకాలతో కూడిన సొంత గది, మంచి పొగాకు, ఓ కారు, రోజు వారీ స్నానం, చిన్న ఉద్యానవనం, స్నాన